క్లుప్తంగా

ఆర్టీసీ ఆదాయం పెంచాలి

మదనపల్లె సిటీ: ఆర్టీసీ ఆదాయం పెంచాలని ఆర్టీసీ–1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణా రెడ్డి తెలిపారు. డిపో కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈపీకె, కెఎంపీఎల్ పెంచాలన్నారు. సిబ్బంది ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. డిపో ఇప్పటికే జిల్లాలో ఆదాయంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ గీత, ఎంఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గురుదత్తాత్రేయ జయంతి



కలకడ : మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ నల్లగుట్టపల్లెలో వెలసిన గురుదత్తాత్రేయస్వామి జయంతిని మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఏడాదికి ఒక మారు నిర్వహించనున్న స్వామి జయంతి వేడుకలను ఆలయ ధర్మకర్త మధుసూదన్ స్వామి ఆధ్వర్యంలో పండితులు సుధాకర స్వామి చేతుల మీదుగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయం సమీంలో అన్నదానం, పల్లకీలో స్వామివారు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. అఖండ జ్యోతి ప్రజ్వలన చేసి దీపదర్శనం భక్తులకు కల్పించారు.

అమరులకు నివాళి

బి.కొత్తకోట: కార్గిల్ యుద్ధంలో అమరుడైన 22 ఏళ్ల యువకుడు విజయాంత్ తాపర్, మైఖేల్ ఓ డయ్యర్‌ను చంపి ఉరి తీయబడ్డ సర్దార్ ఉద్దమ్ సింగ్‌ల జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక రంగసముద్రంరోడ్డులో పాదాచారులు అమరులకు నివాళులర్పించారు. దేశం కోసం వారుచేసిన త్యాగాలను స్మరించుకొంటూ వారి చిత్రపటాలకు పూలమాలవేశారు.

ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

మదనపల్లె సిటీ: స్థానిక బెంగుళూరు రోడ్డులోని విజేత కోచింగ్ సెంటర్‌లో మంగళవారం విద్యార్థులకు ఉచితంగా రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థులకు రక్తవర్గీకరణ చేశారు. ప్రతి ఒక్కరూ బ్లడ్ గ్రూపు తెలుసుకోవాలని హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్దిక్ తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు పురుషోత్తం, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యకొండలో గిరిప్రదక్షణ

తంబళ్లపల్లె: మండలంలోని మల్లయ్యకొండ, సాధుకొండ, ఐనుమకొండల సముదాయాన్ని పౌర్ణమి సందర్భంగా భక్తులు గిరిప్రదక్షణ చేశారు. భక్తులు ప్రత్యేక వాహనంలో తంబళ్లపల్లెకు బయలుదేరి, ముసలికుంట, పెద్దమండ్యం, కలిచెర్ల, వెలిగల్లు, కోటకొండ మీదుగా తంబళ్లపల్లె మల్లయ్యకొండకు చేరుకున్నారు. మార్గమధ్యంలో పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు. కొండపై గల శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి,బాలక్రిష్ణ, మెకానిక్ మల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎస్పీ కేశప్ప

రామసముద్రం: రామసముద్రం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం మదనపల్లె డీఎస్పీ కేశప్ప తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి వివిధ కేసులపై పోలీస్ సిబ్బందికి తగు ఆదేశాలిచ్చారు. అలాగే కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ మద్యం , పేకాట , కోడిపందెలు నిషేధిత వస్తువులు తదితర వాటిపై నిఘా ఉంచాలన్నారు. ఇలాంటి వాటిపై ఎలాంటి రాజీలేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సీఐ శివాంజనేయులు, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌పై ఎంట్రీ ఫీజుకు టెండర్లు

బి.కొత్తకోట: మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై అటవీశాఖ సముదాయంలోకి ప్రవేశానికి, మానస సరోవరంలో బోటు విహారానికి సంబంధించి ప్రైవేటు వ్యక్తులకు లీజుకు అప్పగించేందుకు టెండర్లు నిర్వహణ చేపట్టినట్టు డీఎఫ్ఓ (రాజంపేట) పళణి వివేక్ మంగళవారం తెలిపారు. అటవీ సముదాయంలోకి ప్రవేశించే ప్రతిఒక్కరి నుంచి రూ.20 ఎంట్రీఫీజు వసూలు చేసుకునేందుకు రూ.18 లక్షలుగా టెండర్ విలువ ఖరారు చేశారు. బోటింగ్ ఫీజు ఒక్కొక్కరికి రూ.50 వసూలు చేస్తున్నారు. దీనికి రూ.6లక్షల టెండర్ విలుగా నిర్ణయించి టెండర్లను ఆహ్వానించారు. టెండర్ దారులు దీనికి మించి టెండర్లను దాఖలు చేయాల్సివుంటుంది. ఈనెల 28న రాజంపేట డీఎఫ్ఓ కార్యాలయంలో ఈటెండర్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. అదే టెండర్లను పరిశీలించి ఖరారు చేస్తారు. గత ఏడాది ఎంట్రీఫీజు వసూలు రూ.10 ఉండగా ఏడాది లీజుకు రూ.13,000,786 పలికింది. ఇప్పుడు రూ.20 కావడంతో దీనికి రెండింతలు టెండర్ దాఖలయ్యే సూచనలు ఉన్నాయి.

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు ప్రారంభం

- ఆర్డీవో ఎం.ఎస్.మురళి
- పండుగలా ప్రారంభమైన క్రీడా పోటీలు





మదనపల్లె: బ్యాటింగ్ చేస్తూ క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళి, బి.కొత్తకోట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, పీలేరు: క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

మదనపల్లె: అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభాపాటవాలను వెలికితీయడానికి క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఆర్డీవో ఎం.ఎస్.మురళి అన్నారు. మంగళవారం మదనపల్లె పట్టణం, మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, జీఆర్‌టీ హాకీ మైదానం, శ్రీవేద, వశిష్ట స్కూలులో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, ఎంపిపి రెడ్డమ్మ, జెడ్పీటీసీ ఉదయకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు జింకా వెంకటాచలపతి, నూర్ అజాంలతో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా పతకావిష్కరణ చేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి ఆర్డీవో ఎం.ఎస్.మురళి క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్ పోటీలను బ్యాటింగ్ చేయగా, జెడ్పీటీసీ ఉదయకుమార్ బౌలింగ్ చేశారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహసీల్దార్ మహబూబ్‌చాంద్, డీఎల్‌డీఓ లక్ష్మిపతి, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగు చంద్ర, వైస్ ఎంపీపీ రమణ, బండపల్లి వెంకటరమణ, ఎంపీడీఓ భానుప్రసాద్, ఎంఈఓ రాజగోపాల్, కోఆర్డినేటర్ మహమ్మద్‌ఖాన్, పీడీలు దేవకమ్మ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

బి.కొత్తకోట: క్రీడల్లో విద్యార్థులను అగ్రస్థానంలో నిలపాలని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తే..గత పాలనలో చంద్రబాబు వారాంతంలో హేయంగా రికార్డ్ డ్యాన్సులు చేయించారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక జెడ్పీబాలుర హైస్కూల్ మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి వెలిగించి, క్రీడాకారులతో ప్రతిజ్ఞ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రఫీక్ అహ్మద్, కమీషనర్ పీఆర్.మనోహర్, ఎంపీపీ లక్ష్మనరసమ్మ, మాజీ ఎంపీపి పాగొండ ఖలీల్, ఎంఈవోలు రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారి, మాజీ జెడ్పీటిసీ ప్రదీప్‌రెడ్డి, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆటలతో మానసిక, శారీరక దృఢత్వం

పీలేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆటలతో మానసిక, శారీరక ధృఢత్వం లభిస్తుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఇక నుంచి ప్రతి ఏటా జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములు సమంగా తీసుకుని క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ, తహశీల్దార్ ధనుంజయలు, ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, మహితాఆనంద్, హరిత, భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ లోకేశ్వర్‌రెడ్డి, ఈవో వరప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

నిమ్మనపల్లె: క్రీడలు, వ్యాయామంతోనే ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎంపీపీ నరసింహులు అన్నారు. మంగళవారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కె.సదాశివారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శేషగిరి రావు, ఈఓఆర్డీ చలపతి, ఎంఈఓలు పద్మావతి, నారాయణ, హెచ్‌ఎం అంజాద్‌అలీఖాన్, రిటైర్డు ఆర్ఐ రమణారెడ్డి, పీఈటీ భద్రయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

ములకలచెరువు: మండలంలో మంగళవారం ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ పోలప్ప లాంఛనంగా ప్రారంభించారు. మిగిలిన గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. క్రీడల ద్వారా యువతీ యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించడమే లక్ష్యమని పలువురు నాయకులు అన్నారు.

పెద్దతిప్పసముద్రం: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం–ఆంధ్ర' కార్యక్రమాన్ని సమష్టి కృషితో విజయవంతం చేద్దామని ప్రజా ప్రతినిధులు, అధికారులు అన్నారు. మంగళవారం మండలంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలు క్రీడా పోటీల్లో పాల్గొని యువతీ, యువకులను ఉత్సాహపరిచారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పాలకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

కురబలకోట: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికే సీఎం జగన్ ఆడుదాం ఆంధ్ర చేపట్టారని జిల్లా వ్యవసాయాధికారి చంద్రా నాయక్ అన్నారు. కురబలకోట జెడ్పీ హైస్కూల్‌తో పాటు సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభించారు. ఎంపీపీ బి. దస్తగిరి, జెడ్పీటీసీ బైసాని జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు సుక్కా సుజాత, ఆర్కే కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని కలిచెర్ల సింగిల్ విండో చైర్మన్ సుధాహర రెడ్డి అన్నారు. మండలంలోని ఎన్‌వోపల్లె గ్రామ సచివాలయం పరిధిలో పాతూరు వద్ద 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామ స్థాయిలో ఉన్న విద్యార్థులు, యువత ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కలిచెర్ల పాతూరు, గొనివారిపల్లె క్రికెట్ జట్లకు క్రీడా సామగ్రిని ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జెడ్పీటీసీ పీరమ్మ, మండల ప్రత్యేక అధికారి రవి, తహసీల్దార్ రాము, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఈవోపీఆర్‌డి జనార్దన్, సర్పంచ్‌లు మొలక బయ్యారెడ్డి, జింకా విశ్వనాథ, విశ్వనాథరెడ్డి, సరస్వతి, పద్మావతమ్మ, విజయకుమారి పాల్గొన్నారు.

కేవీపల్లె : గ్రామీణ క్రీడాకారుల్లో దాగివున్న క్రీడాశక్తిని వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి తెలిపారు. మంగళవారం కేవీపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహులు, ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్‌నాయుడు, గజ్జెల శీన్‌రెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, జయరామచంద్రయ్య, సైపుల్లాఖాన్, ఎంఈవో రెడ్డిబాషా పాల్గొన్నారు.

కలికిరి: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మండలంలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహల్ సచివాలయ పరిధిలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తోందన్నారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, మేడికుర్తి సచివాలయ పరిధిలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, గుట్టపాళెంలో సర్పంచ్ వెంకటరెడ్డి క్రీడా పోటీలను ప్రారంభించారు.

వాల్మీకిపురం: యువత క్రీడల్లో రాణించినప్పుడే ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ గంగులమ్మ అన్నారు. మంగళవారం స్థానిక పీపీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వాలీ బాల్ ఆటను ప్రారంభించి, ప్రతిజ్ఞ చేశారు.

రామసముద్రం: రామసముద్రం మండలం దిన్నిపల్లె సమీపంలోని మోడల్‌స్కూల్ మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాల్లో నైపుణ్యం కలిగిన ఆణిముత్యాలను వెలికితీయడం, ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారని నాయకులు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీలు రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, సర్పంచ్ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ: క్రీడలతోనే మనిషికి శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని జెడ్పీటీసీ సద్రీన్ ముక్తియార్, ఎంపీపీ సీతమ్మలు అన్నారు. మంగళవారం స్థానిక ఉర్దూ జెడ్పీహైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడకారులతో రాష్ట్ర ప్రభుత్వం పంపించిన సందేశాన్ని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీడీవో వెంకటేశులు, సింగిల్‌విండో చైర్మన్ నక్కాచంద్రశేఖర్, మాజీ ఎంపీపీ జమీర్, ఎంఈవో సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కలకడ : క్రీడలతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపీపీ శ్రీదేవి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు అన్నారు. మంగళవారం మండలంలోని కె.బాటవారిపల్లె ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, కన్వీనర్ కమలాకర్ రెడ్డి, తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, షావత్‌అల్లీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: యువతకు ఆటలతోనే దేహదారుఢ్యం, మానసిక ప్రశాంత లభిస్తుందని మండల స్పెషల్ ఆఫీసర్ సందప్ప, ఈఆర్‌వో రాఘవేంద్ర, ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. మంగళవారం మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ప్రారంభించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ భార్గవరెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, నాయకులు కోటిరెడ్డి, రామూర్తి, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిమ్మనపల్లె: క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న దృశ్యం



ములకలచెరువు: క్రీడాకారులతో ప్రజా ప్రతినిధులు



కురబలకోట: క్రీడా సామగ్రి అందజేస్తున్న అధికారులు



కేవీపల్లెలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు



కలికిరి: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఇక్బాల్ అహ్మద్



పెద్దమండ్యం: క్రీడాసామగ్రి అందజేస్తున్న దృశ్యం



వాల్మీకిపురం: వాలీబాల్ పోటీలు ప్రారంభం






గుర్రంకొండ : క్రీడా ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రజాప్రతినిధులు, రామసముద్రం: క్రీడలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, కలకడ : క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి, పెద్దతిప్పసముద్రంలో కబడ్డీ ఆడుతున్న దృశ్యం

అభివృద్ధి చేశాం.. ఆదరించండి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అభివృద్ధి చూసి వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పీలేరు పట్టణంలోని మోడల్ కాలనీ, చిత్తూరు రోడ్డు మార్గం రైల్వే గేటు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం అందించిన పథకాలు చదివి వినిపించడం తోపాటు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలు అప్పటికప్పుడు సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో వందశాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గడప గడపకు కార్యక్రమంలో తాము ప్రజల వద్దకు వెళితే ప్రతి కుటుంబం సంతోషంతో కన్పిస్తోందని చెప్పారు. ప్రస్తుతం లభిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పీలేరులో తాము అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. టీడీపీ నాయకులకు ఓర్వలేక పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలపై బురదజల్లే వ్యాక్యలు చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు ఎంత సేపు ఓట్ల కోసం పాకులాడుతున్నారు తప్ప, పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్టదన్నారు. క్యాక్రమంలో జి.వి. రాకేష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, స్టాంపుల నరసింహారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఎన్.వి. చలపతి, మహితాఆనంద్, అరుణ, హుమయూన్, భాస్కర్‌రెడ్డి, హరిత, నాగేంద్ర, నాగభూషణం, షాకీర్, అబీద్, సునీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

సీఐ సురేష్ కుమార్



మాట్లాడుతున్న సీఐ సురేష్ కుమార్

వాల్మీకిపురం: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ సురేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తులు ఎవరైనా అసాంఘిక చర్యలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా పేకాట, కోళ్ల పందేలు, నాటుసారా అమ్మకం, తయారీ, బెల్టు దుకాణాలు నిర్వహిస్తే అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో పార్టీల పేరుతో గొడవలు చేసినా, ప్రజలను భయబ్రాంతులకు గురి చేసినా అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు ప్రజలకు తెలిస్తే నేరుగా తమకు సమాచారం అందించాలని, సీఐ 9440796714, ఎస్ఐ 9440900712ను సంప్రదించాలని ఆయన సూచించారు.

కర్ణాటకకు అక్రమంగా ఇసుక తరలింపు

పెద్దతిప్పసముద్రం: మండలంలోని సంపతికోట నుంచి ఇసుకతో అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న టిప్పర్ ముంతపోగులవారిపల్లిలోని సందుల్లో మంగళవారం చిక్కుకుంది. అక్రమార్కులు ముంతపోగులవారిపల్లి నుంచి కర్ణాటక సరిహద్దు బెలగానిపల్లి కేవలం ఒక కిలోమీటర్ దూరమే అని భావించి రెప్పపాటు ప్రయాణం కావడంతో సునాయాసంగా సరిహద్దు దాటవచ్చని భావించారు. ఈ నేపథ్యంలో ఇసుక టిప్పర్ ముందుకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో డ్రైవర్ ఇసుకను ముంతపోగులవారిపల్లిలోనే లిఫ్ట్ ద్వారా నిల్వ చేసి రెండు ట్రాక్టర్లతో సరిహద్దులు దాటించేశారు. ఇసుకను అక్రమంగా ఎవరు తరలిస్తున్నారనే విషయం అంతుబట్టడం లేదు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై సమగ్రంగా విచారణ చేపట్టి అడ్డుకట్టవేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

నూర్‌భాష్ సంఘం అభివృద్ధికి కృషి

బి.కొత్తకోట: జిల్లాలోని నూర్భాషీయుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పి.మౌలా అన్నారు. మంగళవారం బి.కొత్తకోటలో సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. సంఘ ప్రతినిధులు, నాయకులతో కలిసి చర్చించారు. అనంతరం తంబళ్లపల్లె నియోజకవర్గ సంఘ, సోషల్‌మీడియా కన్వీనర్‌గా జి.దిలీప్‌ను, బి.కొత్తకోట యువజన విభాగం అధ్యక్షులుగా వి.మహబూబ్‌బాషాను నియమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, మాజీ ఉపసర్పంచు మస్తాన్‌వలీ, అజ్మతుల్లా, రెడ్డి అజీజ్, సీవీ. బాషా, ఇమాంసాబ్, ముబారక్ పాల్గొన్నారు.

మన హక్కులను వినియోగించుకోవాలి

వాల్మీకిపురం: వినియోగదారులు వారి హక్కులను పరిరక్షించుకోవడంలో విధులను కూడా బాధ్యతగా నిర్వర్తించాలని ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక కళాశాలలో వినియోగదారుల సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, THAMBALLAPALLI
O.S.No.155 / 2023
Plaintiff : P. Venkatramana
Defendant : D. Adinarayana
Suit Summons to defendant through paper Publication
Defendant :Dorigundla Adinarayana S/o D. Venktramana, Dorigundlavaripalli H/o Madumuru Post, PTM Mandal, Annamayya District, AP.
పై కేసు నందు ఓ.యస్.నెం. 155/2023 నందు మహారాజరాజశ్రీ తంబళ్లపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు వాది అయిన పి.వెంకట్రమణ అప్పు రాబట్టుకొనుటకుగాను మీపైనమా కేసు వేసియున్నారు. పై కేసు నందు మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలాపహరణ చేస్తున్నందు వలన కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు పంపుటకు 02.01.2024వ తేదీ కి వాయిదా వేసియున్నారు. పై తేదికి ఉదయం 10.30 ని.లకు మీరు నేరుగా గాని లేక మీ తరపు వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరయి మీ యొక్క వాదనలు తెలుపుకొనవచ్చును. అట్లు మీరు పై కోర్టుకు హాజరు కాని యెడల మీ పరోక్షమున మీకు వ్యతిరేకముగా కోర్టు వారు తీర్పు చెప్పుదురు.
// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
O.V.RAMACHANDRA ,B.A., BL
Advocate/ Notary
Madanapalle. Cell:94404 47688

